నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, మే 4 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయొచ్చని వారు తెలిపారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

● కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 4 (ఆంధ్రజ్యోతి): కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సూచించారు. కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో ఆదివారం పిక్సెస్ ఐ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు పనిపైనే కాకుండా ఆరోగ్యంపైనూ దృష్టి సారించాలన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, దంత పరీక్షలు తరచూ చేయించుకోవాలన్నారు. 50 కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల ఆరోగ్యం కాపాడడం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పిక్సెస్ ఐ హాస్పిటల్ వారికి ఆ సంఘం అధ్యక్షుడు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల ఏషియన్ పెయింట్స్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కార్పొరేటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్కిల్స్ పెంపొందించుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాశ్, ముర్తుజా, వెంకటేశ్వరరావు, వేగానందం, సలీం, ప్రసాద్, ఏడు కొండలు, రంజిత్‌కుమార్, భాస్కర్, శ్రీను, నరేశ్, శ్రీనునాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు రామకృష్ణ

పేదలందరికీ ఇళ్లు ఇచ్చే వరకూ పోరాడతాం

● సీపీఐ నాయకుడు రామకృష్ణ

గచ్చిబౌలి, మే 4(ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు అవుతున్నా పేదవాడు సొంత ఇంటి కోసం ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఉందని సీపీఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు గూడు కల్పించడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ఇజ్జత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పేదలకు నివాస, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అయితే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. సొంత ఇల్లు లేని కారణంగా పేదలపై భారం పడుతుందన్నారు. పేదలందరికీ ఇళ్లు ఇచ్చే ఇరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చందు యాదవ్, వెంకటస్వామి, ప్రజానాట్య మండలి నాయకులు సుధాకర్, నారాయణ, రఘు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్పలో సమస్యలను పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఖైల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): రాజీవ్ గృహకల్పలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. ఈ ప్రాంతంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం, ఇతర పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గోపీ చెరువు ప్రధాన నాలా పనులు మధ్యలోనే నిలిపివేయడంపై నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులతో మాట్లాడి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు భాస్కర్, పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీకళ, వెంకటేశ్వర్లు, నందయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పుష్పక ప్రయాణం

● ధర తక్కువ.. ప్రయోజనం ఎక్కువ..!
● జేఎన్‌టీయూ టూ ఎయిర్‌పోర్ట్‌కు ప్రయాణం సులభం
● 24/7 అందుబాటులో పుష్పక్ ఏసీ బస్సులు

జేఎన్‌టీయూ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న పుష్పక్ ఏసీ బస్సు



కేపీహెచ్‌బీకాలనీ, మే 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ, అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారితో పాటు విమానాశ్రయంలో పని చేసే ఉద్యోగుల కోసం హైదరాబాద్ ఆర్టీసీ పుష్పక్ ఏసీ బస్సులను నడుపుతోంది. జేఎన్‌టీయూ నుంచి ప్రతి అరగంటకొక బస్సు అందుబాటులో ఉంది. 24/7 బస్సులను నడిపిస్తున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. బస్సులో టికెట్ ధర తక్కువగా ఉండడం.. ప్రయోజనాలు ఎక్కువగా ఉండడంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో కాకుండా పుష్పక్ ఏసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

సమయాలివే..

జేఎన్‌టీయూ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పుష్పక్ ఏసీ బస్సులు ప్రయాణించే సమయ పట్టికను ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. జేఎన్‌టీయూ చౌరస్తా నుంచి 300 అడుగుల మేర హైటెక్‌సిటీ వైపు వస్తే ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 సీతారామాంజనేయ స్వామి ఆలయం ముందు పుష్పక్ ఏసీ బస్టాపు ఉంటుంది. ఎయిర్‌పోర్టు ఉద్యోగులు, డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమాన సమయాలను బట్టి ప్రతి పావు, అర్ధ గంటకొకసారి బస్సు సౌకర్యం కల్పించారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3.50, 4.20, 4.50, 5.20, 5.35, 5.50, ఉదయం 6.05, 6.20, 6.35, 6.50, 7.05, 7.20, 7.35, 7.50, 8.05, 8.20, 8.35, 8.50, 9.05, 9.20, 9.35, 9.50, 10.05, 10.20, 10.35, 10.50, 11.05, 11.20, 11.35, 11.50, మధ్యాహ్నం 12.05, 12.20, 12.35, 12.50, 1.05, 1.35, 2.05, 2.20, 2.50, 3.05, 3.20, 3.35, 3.50, 4.05, 4.20, 4.35, 4.50, 5.05, 5.20, 5.35, 5.50, సాయంత్రం 6.05, 6.20, 6.35, 6.50, 7.05, 7.20, 7.35, 7.50, రాత్రి 8.05, 8.35, 8.50, 9.05, 9.20, 9.45, 10.05, 10.20, 10.35, 11.05, 11.20, 11.35, 11.50, అర్ధరాత్రి తర్వాత 12.05, 12.35, 1.05, 1.35, 2.05, 2.35, 3.20 సమయాల్లో బస్సులు నడుస్తాయని అధికారులు తెలిపారు.

బస్సుల్లోనే సౌకర్యం..

పుష్పక్ ఏసీ బస్సులు పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులు. ఇవి పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవు. ఇందులో చాలా సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు. మొబైల్స్, లాప్‌ట్యాప్ చార్జింగ్ పెట్టుకోవచ్చు. అనుభవం కలిగిన డ్రైవర్లు ఉండడం వల్ల ఆన్‌టైంకు గమ్యస్థానం చేరడానికి అవకాశం ఉంటుంది. డొమెస్టిక్ టెర్మినల్‌కైతే అతి దగ్గరకు చేరుకోవచ్చు. క్యాబ్స్ బుక్ చేసుకోవాలంటే వర్షాలు, ట్రాఫిక్ సమయం, పీక్ అవర్స్‌లో ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి రేటు అధికం కూడా. కానీ పుష్పక్ బస్సుల్లో మాత్రం ఎప్పుడూ ఒకటే ధర. సొంత వాహనాలు ఉన్నా చాలా మంది పుష్పక్ ఏసీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు.

బస్‌పాస్ సౌకర్యం..

రోజూ ఎయిర్‌పోర్టుకు వెళ్లే వారి కోసం ఆర్టీసీ బస్‌పాస్ సౌకర్యం కల్పించింది. ఎయిర్‌పోర్టులో పనిచేసే ఉద్యోగులకు ఇది చాలా ఉపయోగపడుతుంది. నెలవారి పాస్ తీసుకోవడం వల్ల డబ్బు ఆదా అవుతుంది. జేఎన్‌టీయూ నుంచి విమానాశ్రయానికి నేరుగా ప్రయాణం చేయవచ్చు. ఒక్క రోజు వెళ్లడానికి టికెట్ ధర రూ.300 ఉంటుంది. కానీ బస్‌పాస్ ధర రూ. 5,310 మాత్రమే. నిజాంపేట్, బాచుపల్లి, మల్లంపేట్, ఎల్లమ్మబండ, గాజులరామారం, జగద్గిరిగుట్ట, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే వారికి ఇది ఎంతో ఉపయుక్తం. పుష్పక్ ఏసీ బస్‌పాస్ తీసుకోవడం వల్ల ఆయా బస్సులతో పాటు దిగిన తర్వాత సిటీలోని ఏ ప్రాంతానికి అయినా సరే ఏసీ, నాన్ ఏసీ సిటీ బస్సుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండా పుష్పక్ బస్‌పాస్ చూపించి ఉచితంగా ప్రయాణాలు చేయవచ్చు. పది రోజుల వ్యవధిలో తిరుగుప్రయాణం ఉంటే మాత్రం రానుపోను టికెట్ ఒక సారి తీసుకోవడం వల్ల రూ.60 డిస్కౌంట్‌తో రూ.540 చెల్లిస్తే సరిపోతుంది.



పరీక్షా కేంద్రంలోకి వెళుతున్న విద్యార్థులు



పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు

'నీట్'గా ముగిసిన పరీక్ష

● 181 మంది విద్యార్థుల హాజరు
● పరీక్షా కేంద్రాల వద్ద తల్లిదండ్రుల పడిగాపులు

కూకట్‌పల్లి, మే 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 184 మంది విద్యార్థులకు గాను 181 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఉదయం 11.30 నుంచే అధికారులు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఇన్విజిలేటర్‌లు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించాకే లోపలికి అనుమతించారు మధ్యాహ్నం 1.30 గంటలకు గేటు మూసివేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష కొనసాగింది. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కొందరు వారి పిల్లలను గుండెకు హత్తుకొని పరీక్ష బాగా రాయి అంటూ ధైర్యం చెప్పారు. ఓ విద్యార్థి పరీక్ష గేటు ముగిసే ఒక్క నిమిషం ముందు వచ్చింది. ఆ విద్యార్థి గాబరా పడడంతో అధికారులు విద్యార్థికి ధైర్యం చెప్పి లోనికి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలీసులు పేరెంట్స్‌ను పరీక్ష కేంద్రం నుంచి కాస్త దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్నంత సేపు వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం వద్దే నిల్చున్నారు.

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

● పోలీసులకు పట్టించిన స్థానికులు
● వైన్‌షాపుతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన
● పెట్రోలింగ్ నిర్వహించాలని వినతి

అల్లాపూర్, మే 4 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్‌లో శనివారం అర్ధరాత్రి ఓ వ్యక్తి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. ఆ వ్యక్తి ప్రవర్తనతో విసిగిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వివరాల్లోకి వెళితే.. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఆంధ్రాబ్యాంక్ వీధిలో మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. నివాస గృహాల నడుమ రోడ్డు మీద మూత్ర విసర్జన చేశాడు. అతని వికృత చేష్టలకు స్థానికులు నివ్వెరపోయారు. అంతటితో ఆగకుండా అతను ఓ యువకుడిపై దుర్భషలాడుతూ దాడికి యత్నించగా తృటిలో ఆ యువకుడు తప్పించుకున్నాడు. వెంటనే అప్రమత్తమైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యుడు జితేందర్ పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతణ్ణి పీఎస్‌కు తీసుకెళ్లారు. గృహ సముదాయాలు, స్కూళ్లు, మందిరాల సమీపంలో వైన్‌షాపు, పర్మిట్‌రూం ఏర్పాటుతో తాము నిత్యం ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పోలీసులతో వాపోయారు. మందుబాబుల వికృత చేష్టలతో మహిళలు, ఆడపిల్లలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. గతంలో ఆంధ్రాబ్యాంకు వీధి కూడలి వద్ద పోలీసు ఔట్‌పోస్టులో సిబ్బంది ఉండేవారని, ఆ ఔట్ పోస్టును పునరుద్ధరించాలని స్థానికులు కోరారు. అదే విధంగా గాయత్రినగర్‌లోని లైబ్రరీ పార్కు, రైల్వే ట్రాక్ మధ్యన కొందరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని, బర్త్‌డే అంటూ కేకులు కట్ చేస్తూ మద్యం తాగుతున్నారని.. ఆ ప్రాంతంలోనూ పెట్రోలింగ్ చేయాలని స్థానికులు పోలీసులను కోరారు.



న్యూసెన్స్ చేసిన వ్యక్తిని పోలీసులకు అప్పగిస్తున్న స్థానికులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 45, కాకరకాయ 40, బీరకాయ 45, క్యాబేజీ 10, బీన్స్ 105, క్యారెట్ 21, గోబిపువ్వు 23, దొండకాయ 23, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 20, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



గ్లాస్ ఫ్యాక్టరీ క్వార్టర్స్ రోడ్డులో ఏరులై పారుతున్న మురుగు నీరు

రోడ్డుపై మురుగు నీరు

● ఇబ్బందుల్లో ప్రజలు

అల్లాపూర్, మే 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై పారుతున్న మురుగునీరుతో పాదాచారులు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అల్లాపూర్, బోరబండ డివిజన్ పరిధిలోని గ్లాస్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌లో మురుగునీరు ఏరులై పారుతోంది. దీనిపై స్థానికులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. ముక్కుపిండి ప్రాపర్టీ ట్యాక్స్‌లు వసూలు చేస్తున్న బల్దియా అధికారులకు ప్రజల సమస్యలు పట్టవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి గ్లాస్ ఫ్యాక్టరీ క్వార్టర్స్ రోడ్డులోని మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

దంపతుల అదృశ్యం



శ్రీనివాస్



శోభ

హైదర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో దంపతులు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన సిద్ధబాతుల శ్రీనివాస్ (50), శోభ (45) భార్యాభర్తలు. వారి బంధువుల ఇంట్లో పెళ్లికి హాజరయ్యేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో శ్రీనివాస్ తాను ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ తన చెల్లికి ఏడు పేజీల లేఖను ఫోన్ ద్వారా పంపించాడు. తమ కోసం వెతకవద్దని అందులో పేర్కొన్నాడు. ఆ తర్వాత ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో శ్రీనివాస్ సోదరుడు అశోక్ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

● ఆకతాయిల పనితో ఫైర్ సిబ్బంది హైరానా
● మంటల్లో కాలిపోతున్న విలువైన వస్తువులు

బాలానగర్, మే 4 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో పొడిగా ఉన్న వాతావరణం, అపరిశుభ్రత, అప్రమత్తత లేకపోవడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో చెత్తకు నిప్పుపెట్టడం సాధారణ దృశ్యంగా మారిపోయింది. పర్యావరణ పరిరక్షణ కోసం చెత్తను బహిరంగంగా కాల్చడం నేరమే. అయినా సరే ప్రజలెవరూ నిబంధనలు పాటించడం లేదు. జీహెచ్‌ఎంసీ అధికారులు చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో ప్రజలు స్వచ్ఛత పేరుతో చెత్తను తగలబెడుతున్నారు. వేసవికాలం కావడంతో చెత్తను కాల్చే సందర్భంలో మంటలు చెలరేగి ఏదో ఒక అగ్ని ప్రమాదం సంభవిస్తుంది. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతుండడంతో అగ్నిమాపక సిబ్బంది నానా హైరానా పడుతున్నారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు.

హెచ్‌ఎంటీ జంగల్, ఐడీపీఎల్ ప్రాంతాలలో..

జీడిమెట్ల హెచ్‌ఎంటీ జంగల్, ఐడీపీఎల్ వెనుక, జగద్గిరిగుట్ట నుంచి షాపూర్ నగర్ వెళ్లే దారిలో ఉన్న ఓపెన్ ల్యాండ్‌లో కొందరు చెత్తను బహిరంగంగా కాల్చివేస్తున్నారు. మరికొందరు బహిరంగ ప్రదేశాల్లో సిగరేట్ తాగుతూ చెత్తకుప్పలపై పడేయడంతో అందులో ఉన్న కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు అంటుకుని మంటలు చెలరేగుతున్నాయి. వేసవిలో మంటలు భారీగా చెలరేగడంతో పక్కనే విలువైన వస్తువులు కాలిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చెత్తను కాల్చడంతో వాయుకాలుష్యం పెరిగిపోతోంది. కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు వెలువడడంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



జీడిమెట్లకు వెళ్లే దారిలో ఉన్న ఖాళీస్థలంలో తగలబడుతున్న చెత్త



బోరబండలో మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది



హెచ్‌ఎంటీ జంగల్‌లో చెత్తను తగలబెట్టిన ఆకతాయిలు(ఫైల్)

చెత్తను తగులబెట్టిన వారికి జరిమానా విధించాలి

చెత్త కుప్పలను తగలబెట్టి వికృతానందం పొందే ఆకతాయిలను గుర్తించి వారికి జరిమానా విధించాలి. అది వాళ్లకు సరదాగా ఉన్నప్పటికి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. కొన్ని సమయాల్లో వాటి పక్కనే ఉన్న వాహనాలు, ఇతర వస్తువులు కాలిపోతున్నాయి. భారీగా ఆస్తినష్టం వాటిల్లుతోంది.

- వినోద్, బాలానగర్

చెత్తను కాల్చొద్దు



బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం చట్టరీత్య నేరం. చెత్త కుప్పలు అంటుకున్నప్పుడు స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇస్తున్నారు. ఎవరో ఆకతాయిలు చేసిన పనికి ఫైర్ యాక్సిడెంట్ అంటూ తమకు కాల్ చేస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక అది చెత్తకుప్పలను కాల్చివేస్తున్నారని తెలిసి వెనక్కి వస్తున్నాం. ఈ నెల 3న శనివారం రోజున బోరబండలో ఇలాంటి సంఘటనే జరిగింది. ప్రజలు చెత్తకుప్పలను తగల బెట్టకుండా అవగాహన పెంచుకుని పారిశుధ్య కార్మికులకు చెప్పి చెత్తను తీసుకువెళ్ళేలా చూడాలి.

- పూర్ణకుమార్, ఎస్‌ఎఫ్‌వో, సనత్‌నగర్

64 చెరువులను అభివృద్ధి చేస్తాం



ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, మే 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సుందరీకరణలో భాగంగా నిర్వహిస్తున్న పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. చెరువుల సుందరీకరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసి పట్టుకోవచ్చని, చెరువుల్లో జలకళతో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మియాపూర్ రూపురేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు..

మియాపూర్ ఏఎస్‌రాజు నగర్‌లోని టెంపుల్ పార్కులో రామకృష్ణ ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఉత్సవమూర్తుల విగ్రహాల బహుకరణ మహోత్సవంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ఖైల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ ప్రకాష్‌నగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఉదయం ఆలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

రాజీవ్ గృహకల్పలో సమస్యలను పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఖేల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): రాజీవ్ గృహకల్పలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. ఈ ప్రాంతంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం, ఇతర పనులను ఆయన పరిశీలించారు. గోపీ చెరువు ప్రధాన నాలా పనులు మధ్యలోనే నిలిపివేయడంపై హైడ్రా అధికారులతో చర్చించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు భాస్కర్, పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీకళ, వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి


గరుడ వాహనంపై కొలువుదీరిన స్వామివారు

వైభవంగా కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఖేల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి విశేష కైంకర్యాలు నిర్వహించారు. నిత్యపూజలతో పాటు యాగశాలలో వెంకటేశ్వర మూలమంత్ర హోమం, మహా సుదర్శన హోమం, సుందరకాండ హోమం జరిపించారు. దేవాలయంలో మూల విరాట్‌కు 75 కేజీల పులిహోర, వివిధ రకాల పళ్లు, డ్రైఫ్రూట్స్‌తో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం నిత్యహోమం వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనంపై అలంకరించి దేవాలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఆలయ అర్చకులు రామకృష్ణమాచార్యులు, శ్రీకాంత్ పర్యవేక్షణలో జరుగుతున్న వేడుకల్లో కార్మికులు, కాలనీవాసులు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పేదలందరికీ ఇళ్లు ఇచ్చే వరకూ పోరాడతాం

● సీపీఐ నాయకుడు రామకృష్ణ

గచ్చిబౌలి, మే 4(ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా పేదవాడు సొంత ఇంటికోసం ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఉందని శేరిలింగంపల్లి మండల సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు గూడు కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఆదివారం ఇజ్జత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పేదలకు నివాస, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అయితే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. సొంత ఇల్లు లేని కారణంగా పేదలపై భారం పడుతుందన్నారు. పేదలందరికీ ఇళ్లు ఇచ్చే ఇరకు పోరాటాలు చేస్తామని, అందుకోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చందుయాదవ్, వెంకటస్వామి, ప్రజానాట్య మండలి నాయకులు సుధాకర్, నారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో సేదతీరిన ప్రజలు

● రోడ్లపై నీరు నిలవడంతో స్తంభించిన ట్రాఫిక్

మియాపూర్, మే 4(ఆంధ్రజ్యోతి): ఆదివారం ఉదయం నుంచి ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రజలు మధ్యాహ్నం కురిసిన వర్షంతో సేదతీరారు. అయితే వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గంట పాటు వర్షం.. ఆ తర్వాత మళ్లీ ఎండ రావడంతో ఓ పక్క జలమయమైన రోడ్లు, మరోపక్క ఉక్కపోతతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. మియాపూర్, ఆల్విన్‌కాలనీ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ స్తంభించి వాహనాలు నిలిచిపోయాయి. దీంతో మియాపూర్ నుంచి ఆల్విన్‌కాలనీకి వెళ్లేందుకు అరగంట సమయం పట్టింది. రోడ్లపై నీరు తగ్గిన అనంతరం వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి.


కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక ఉపనయనాలు

ధర్మ పరిరక్షణకు సమైక్యంగా ముందుకుసాగాలి

హైదర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట సెవెన్‌హిల్స్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 9 మందికి శాస్త్రవేత్తంగా వేద పండితులు దుర్గాచరణ్ ఉపనయన సంస్కార క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవి, రచయిత పుట్టమురాజు రామచంద్ర మూర్తి మాట్లాడుతూ.. రోజురోజుకు హిందూ ధర్మానికి ఎంతో గౌరవం పెరుగుతుందన్నారు. సంస్కృతి, ధర్మాన్ని పరిరక్షించడం కోసం అందరూ సమైక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నరసింహారావు, శ్రీనివాస్, కరుణాకర్, మాణిక్యాలరావు, శంకర్, రామారావు, లక్ష్మీనారాయణ, వెంకటరమణి, కల్యాణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

భెల్ చౌరస్తా.. ఇకపై ట్రాఫిక్ ఫ్రీ

బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో పూర్తైన ఫ్లైఓవర్ నిర్మాణం

● నేడు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభం
● తగ్గనున్న ట్రాఫిక్ సమస్య
● హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

ఖేల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): వేలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఎన్‌హెచ్ 65పై బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేసుకుని నేడు ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ.172 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించారు. చందానగర్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా మీదుగా అశోక్‌నగర్ వరకు 1.6 కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేశారు. ఎనిమిది నెలల క్రితమే పనులు పూర్తి కావాల్సి ఉన్నా.. వివిధ కారణాలతో నిర్మాణ పనుల్లో జాప్యం జరిగింది. అయితే ఎట్టకేలకు నిర్మాణం పూర్తి కావడంతో నేడు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. విద్యుత్ దీపాలు, వేగ నియంత్రణ హెచ్చరిక బోర్డులు, ఆర్చి ఏర్పాటు చేశారు. ఫ్లైఓవర్ డివైడర్ మధ్యలో పూల మొక్కలు, చిన్నచిన్న క్రోటాన్‌లను ఏర్పాటు చేసి మరింత శోభను తీసుకువచ్చారు. సోమవారం జరిగే ప్రారంభోత్సవానికి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.


బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫ్లైఓవర్

కింది భాగంలో సుందరీకరణ

ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధం కావడంతో మొక్కలతో కూడిన కుండీలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లైఓవర్ కింది భాగంలో పచ్చిక బయళ్లు, పుల మొక్కలు, క్రోటాన్‌లను పెంచుతున్నారు. ముఖ్యంగా బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహం చుట్టూ సుందరంగా తీర్చిదిద్దారు. చౌరస్తాకు నూతన శోభను తీసుకువచ్చారు. మరోపక్క ఫ్లైఓవర్‌కు ఆనుకుని ఉన్న అప్రోచ్ రోడ్డుపై సైతం సుందరీకరణ పనులు చేపట్టారు. ప్రమాద సూచికలు, పెయింటింగ్ పనులు పూర్తి చేశారు. బీహెచ్‌ఈఎల్ చౌరస్తాకు కొత్త శోభ సంతరించుకోవడంపై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఫ్లైఓవర్ డివైడర్‌పై ఏర్పాటు చేసిన మొక్కలు


ఫ్లైఓవర్ కింది భాగంలో పచ్చదనం


ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన భెల్ చౌరస్తా ప్రాంతం


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్


ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

64 చెరువులను అభివృద్ధి చేస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, మే 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సుందరీకరణలో భాగంగా నిర్వహిస్తున్న పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. చెరువుల సుందరీకరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసి పట్టుకోవచ్చని, చెరువుల్లో జలకళతో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మియాపూర్ రూపురేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు..

మియాపూర్ ఏఎస్‌రాజు నగర్‌లోని టెంపుల్ పార్కులో రామకృష్ణ ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఉత్సవ మూర్తుల విగ్రహాల బహూకరణ మహోత్సవంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, నరేందర్ బల్లా, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ఖేల్‌కాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ ప్రకాష్‌నగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఉదయం ఆలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పవన్‌గౌడ్, రమేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, గౌతమ్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

జూన్ 28న ఇంటర్నేషనల్

ఐకానిక్ అవార్డ్స్ టాలీవుడ్ సీజన్-1

గచ్చిబౌలి, మే 4(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్స్ టాలీవుడ్ సీజన్-1 కార్యక్రమాన్ని జూన్ 28న నగరంలో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు రవిప్రకాశ్, బాలీవుడ్ నటి నకితరావల్, దర్శకులు ప్రదీప్, రాఖీసింగ్, నటుడు రేవంత్, ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డుల వ్యవస్థాపకుడు మహ్మద్ లతీప్, చైర్మన్ ఆదిత్యకురాన్ తదితరులు టాలీవుడ్ సీజన్-1 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నటుడు రవిప్రకాశ్ మాట్లాడుతూ.. రివార్డులతో పాటు కళాకారులకు అవార్డులు ఎంతో ముఖ్యమన్నారు. అవార్డులు ప్రోత్సాహాన్ని, గుర్తింపును ఇస్తాయన్నారు. తెలుగు సినిమా రంగంలో కళాకారులు, టెక్నీషియన్లకు ఐఐఏ టాలీవుడ్ అవార్డ్స్ నైట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహ్మద్ లతీప్ మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నామని, తెలుగు చిత్ర పరిశ్రమలో కళాకారులతో పాటు ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరినీ గౌరవించుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ రోషన్, పెన్సిల్-9 వ్యవస్థాపకురాలు త్రిషత ముఖర్జీ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

బేగంపేట, మే 4(ఆంధ్రజ్యోతి): యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రసూల్‌పురలోని అన్నానగర్‌కు చెందిన నరేష్ (23) ఓ ప్రైవేటు ఉద్యోగి. అతనికి భార్య, మూడు నెలల కుమారుడు ఉన్నారు. కొద్ది నెలలుగా వారి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపం చెందిన నరేష్ ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బయటికి వెళ్లి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు తీయగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన 'నీట్'

కూకట్‌పల్లి, మే 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 184 మంది విద్యార్థులకు గాను 181 మంది హాజరయ్యారు. ఉదయం 11.30 నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఇన్విజిలేటర్లు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించాకే లోపలికి అనుమతించారు మధ్యాహ్నం 1.30 గంటలకు గేటు మూసివేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష కొనసాగింది. ఓ విద్యార్థి పరీక్ష గేటు ముగిసే ఒక్క నిమిషం ముందు వచ్చి కంగారు పడటంతో అధికారులు ధైర్యం చెప్పి లోపలికి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం నుంచి కాస్త దూరంగా వెళ్లాలని పోలీసులు కోరగా.. పరీక్ష జరుగుతున్నంత సేపు కాస్త దూరంలో వారు వేచి ఉన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

అల్లాపూర్, మే 4 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్‌లో శనివారం అర్ధరాత్రి ఓ వ్యక్తి మద్యం మత్తులో హల్చల్ చేశాడు. అతడి ప్రవర్తనతో విసిగిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వివరాల్లోకి వెళితే.. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఆంధ్రాబ్యాంక్ వీధిలో మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. నివాస గృహాల వద్ద రోడ్డు మీద మూత్ర విసర్జన చేశాడు. అతడి వికృత చేష్టలకు స్థానికులు నివ్వెరపోయారు. అంతటితో ఆగకుండా ఓ యువకుడిపై దుర్భాషలాడుతూ దాడికి యత్నించగా అతను తప్పించుకున్నాడు. వెంటనే అప్రమత్తమైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యుడు జితేందర్ పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. గృహ సముదాయాలు, స్కూళ్లు, ఆలయాల సమీపంలో వైన్‌షాపు, పర్మిట్‌రూం ఏర్పాటుతో తాము నిత్యం ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పోలీసులతో వాపోయారు. మందుబాబుల వికృత చేష్టలతో మహిళలు, యువతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. గతంలో ఆంధ్రాబ్యాంకు వీధి కూడలి వద్ద పోలీసు ఔట్‌పోస్టులో సిబ్బంది ఉండేవారని, ఆ ఔట్ పోస్టును పునరుద్ధరించాలని స్థానికులు కోరారు. అదే విధంగా గాయత్రినగర్‌లోని లైబ్రరీ పార్కు, రైల్వే ట్రాక్ మధ్య కొందరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతూ, బర్త్‌డే అంటూ కేకులు కట్ చేస్తూ మద్యం తాగుతున్నారని.. ఆ ప్రాంతంలోనూ పెట్రోలింగ్ నిర్వహించాలని స్థానికులు పోలీసులను కోరారు.


న్యూసెన్స్ చేసిన వ్యక్తిని పోలీసులకు అప్పగిస్తున్న స్థానికులు


ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రవికుమార్‌యాదవ్ తదితరులు

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

గచ్చిబౌలి, మే 4(ఆంధ్రజ్యోతి): జనగణనతో పాటు కులగణన నిర్వహించి అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చారి రవికుమార్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు మసీద్‌బండలో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఆయన మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లేశ్, రాధాకృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్, శ్రీనివాస్, అరవింద్, రాజేష్, కిషోర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులపై చెల్లికి ఏడు పేజీల లేఖ.. అదృశ్యం

హైదర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో దంపతులు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన సిద్ధబాతుల శ్రీనివాస్ (50), శోభ (45) భార్యాభర్తలు. వారు బంధువుల ఇంట్లో పెళ్లికి హాజరయ్యేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో శ్రీనివాస్ తాను ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ తన చెల్లికి ఏడు పేజీల లేఖను ఫోన్ ద్వారా పంపించాడు. తమ కోసం వెతకవద్దని అందులో పేర్కొన్నాడు. ఆ తర్వాత ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో శ్రీనివాస్ సోదరుడు అశోక్ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


శ్రీనివాస్


శోభ


వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

● కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 4(ఆంధ్రజ్యోతి): కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సూచించారు. కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో ఆదివారం పిక్సెస్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు పనిపైనే కాకుండా ఆరోగ్యంపైనా దృష్టి సారించాలన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, దంత పరీక్షలు తరచూ చేయించుకోవాలన్నారు. 50 కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. కార్మికుల ఆరోగ్యం కాపాడడం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పిక్సెస్ ఐ హాస్పిటల్ యాజమాన్యానికి కార్మిక సంఘం నాయకులు సాంబశివరావు, శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల ఏషియన్ పెయింట్స్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కార్పొరేటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్కిల్స్ పెంపొందించుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాశ్, ముర్తుజా, వెంకటేశ్వరరావు, వేగానందం, సలీం, ప్రసాద్, ఏడు కొండలు, రంజిత్‌కుమార్, భాస్కర్, శ్రీను, నరేశ్, శ్రీనునాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఫొటో తీయండి.. ఫిర్యాదు చేయండి

గాజులరామారం, మే 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. 'ఫొటో తీయండి.. ఫిర్యాదు చేయండి' అని సోషల్ మీడియా వేదికగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకొనేందుకు ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ కోరారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్ నివారణ కోసం చర్యలు చేపడతామని, ఎవరైనా రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన యూటర్న్‌ల వద్ద కాకుండా, తక్కువ సమయంలో గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో ఎవరైనా రాంగ్‌సైడ్‌లో డ్రైవింగ్ చేస్తుంటే.. సదరు వ్యక్తి ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని, వారిపై తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనాన్ని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారని.. పోలీసులు ఏర్పాటు చేసిన యూటర్న్ వద్దనే వాహనాలను మలుపు తీసుకోవాలని సూచించారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులను ప్రజలు ఫొటోలు తీస్తే 9490617346 / 9490617271కు వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు.


జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086



శరణ్యకు చెక్కును అందజేస్తున్న భరత్‌సింహారెడ్డి

పేద విద్యార్థులను ఆదుకోవాలి

పేట్‌బషీరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మేడ్చల్ బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ భరత్‌సింహారెడ్డి అన్నారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని డి. శరణ్య 571/600 మార్కులు సాధించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా శరణ్యను భరత్‌సింహారెడ్డి శాలువాతో సన్మానించి, రూ. 10 వేల చెక్కును అందజేశారు. పేదల విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు జి. రాజు, వీరారెడ్డి దుర్గయ్య, ప్రతాప్, కృష్ణ, సాయిలు, సతీష్ చక్రవర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శరణ్, మహేష్ పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్ర కాలనీలో భరత్‌సింహారెడ్డి ఆదివారం పర్యటించారు. కాలనీలో రోడ్లు, మురుగు నీటి సమస్యలు ఉన్నాయని, పారిశుధ్య సిబ్బంది రోడ్లను సరిగా ఊడ్చడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని భరత్‌సింహారెడ్డి స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చంద్రమౌళి, పీవీ. శ్రీనివాస్, శ్రీకాంత్, ఉపేంద్ర, కోటేశ్వరరావు, రాములుగౌడ్, మహేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, మాధవరెడ్డి, జ్ఞానేశ్వర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



కొబ్బరి కాయను కొడుతున్న ఎమ్మెల్యే

హన్మంతుడి దయ అందరిపై ఉండాలి

పేట్‌బషీరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : హన్మంతుడి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కోరుకున్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని జయభేరి కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సంజీవని ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రభకర్‌రెడ్డి, వేందర్, లక్ష్మణ్, జయభేరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భగీరథ జయంతి

శ్రీభగీరథ మహాజయంతి సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సగర భవనంలో భగీరథ చిత్రపటానికి మేడ్చల్ సగర సంఘం అధ్యక్షుడు కృష్ణ సాగర్, మున్సిపల్ సగర సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, కొంపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ సాగర్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీరాజు, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-(పేట్‌బషీరాబాద్ - ఆంధ్రజ్యోతి)



మ్యాన్‌హోల్ ఏర్పాటు కోసం అధికారులు తవ్వి వదిలేసిన రోడ్డు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

గాజులరామారం, మే 4 (ఆంధ్రజ్యోతి) : మ్యాన్‌హోల్ మరమ్మతుల కోసం రోడ్డు మధ్యలో తవ్వి రెండు వారాలు గడుస్తున్నా అధికారులు పనులు పూర్తి చేయకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని రాంకీ అపార్టుమెంట్‌కు ఎదురుగా ఉన్న రోడ్డులో జీహెచ్‌ఎంసీ సిబ్బంది మ్యాన్‌హోల్‌పై మూతలు ఏర్పాటు చేసేందుకు గుంతలు తవ్వారు. రోజులు గడుస్తున్నా, పనులు పూర్తికాక పోవడంతో రాత్రి సమయంలో వాహనదారులు ఆ గుంతలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఆన్‌లైన్ పేమెంట్స్‌తో 'చిల్లర' లొల్లికి చెక్!

పేట్ బషీరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సుల్లో చిల్లర కోసం గతంలో ప్రయాణికులు కండక్టర్ మధ్య గొడవలు జరుగుతుండేవి. కండక్టర్ దగ్గర చిల్లర లేకపోతే ఇద్దరు ప్రయాణికులను చిల్లర తీసుకోమని చెప్పి నోట్లు ఇచ్చేవారు. ఈ చిల్లర సమస్యను అరికట్టేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఆన్‌లైన్ పేమెంట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. టికెట్ ధర ఎంత ఉంటే అంత ప్రయాణికుడు ఆన్‌లైన్‌లో చెల్లిస్తే వెంటనే కండక్టర్ టికెట్‌ను ఇస్తున్నారు. ఇలాంటి సాంకేతికతను ఇతర రంగాల్లోనూ మరింత పెంచేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.



స్కానింగ్ చేస్తున్న యువకుడు

క్రీడా ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలు

- కూల్చివేసిన తండా యువకులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కబ్జాదారుడు

దుండిగల్, మే 4 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ తండాలో క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. తండా యువకులు ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. స్థానిక ఆర్‌ఐ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నాడు. దీంతో విసుగు చెందిన తండా యువకులు.. క్రీడా ప్రాంగణంలో నిర్మించిన రెండు అక్రమ నిర్మాణాలను స్వయంగా కూల్చి వేశారు. జీతాల రూపంలో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్న రెవెన్యూ సిబ్బంది ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని యువకులు మండిపడుతున్నారు. తమ బస్తీ యువకుల మాదిరిగానే ఇతర ప్రాంతాల్లో యువకులు ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకోవాలని పలువురు కోరారు.

యువకులపై ఫిర్యాదు

రెండు నిర్మాణాలను కూల్చివేసిన యువకులపై అక్రమ నిర్మాణదారుడు ఫిర్యాదు చేశాడు. సర్వేనెంబరు 684లో ఒక నాయకుడు కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయాడు. ఇతను క్రీడా ప్రాంగణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలకు తెర లేపాడు. అంతేకాక ఈ నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కూడా ఉన్నాయని, తన పలుకుబడిని ఉపయోగించి, యువకులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా ఘటనా స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు విచారణ మొదలు పెట్టారు. తండాలోని దాదాపు 100 మంది యువకులు తాము ఏ తప్పు చేయలేదని, గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మంజూరు చేసిందని, ఇప్పుడు ఆ స్థలం కబ్జా అవుతోందని తాము పలుసార్లు రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతోనే తాము అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని తెలిపారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన క్రీడా ప్రాంగణాన్ని కబ్జా చేసిన వ్యక్తిని వదిలేసి, తమపై ఎలా చర్యలు తీసుకుంటారని యువకులు ప్రశ్నించారు. తమపై పై కేసులు పెడితే సోమవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌తో పాటు సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని యువకులు హెచ్చరిస్తున్నారు.



తండాలోని క్రీడా ప్రాంగణంలోని అక్రమ నిర్మాణాల వద్దకు చేరుకున్న యువకులు

నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి

● ఎంపీ ఈటల, ఎమ్మెల్యే వివేకానంద్

గాజులరామారం, మే 4 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఆటవిడుపు, పెద్దలకు మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్-2లో రూ. 80 లక్షలతో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర పార్కును, రూ.70 లక్షలతో 3500 గజాల స్థలంలో ఏర్పాటు చేసిన మహాదేవపురం పార్కును ప్రారంభించారు. అలాగే, ఉషోదయ కాలనీ ఫేజ్-1లో రూ. 40 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల, ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు. పలు బస్తీలు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగరవాసులు ఉరుకుల పరుగుల జీవనంలో తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని పరికరాలను ఉపయోగించి వ్యాయామం చేస్తే శారీరక ధృఢత్వం, ఆరోగ్యంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, నాయకులు తెలంగాణ సాయి, బాలరాజు, చెట్ల వెంకటేష్, ఇబ్రహీమ్, శ్రీనివాస్, కమలాకర్, దుగ్యాల ప్రసాద్, వెంకట్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మహదేవపురం పార్కులోని ఓపెన్ జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు



విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి పంపిస్తున్న కళాశాల సిబ్బంది

ప్రశాంతంగా 'నీట్'

దుండిగల్, మే 4 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరగగా, ఉదయం 11 గంటల నుంచే విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి కళాశాల వద్దకు చేరుకున్నారు. కళాశాల సిబ్బంది విద్యార్థుల హాల్ టికెట్, ఆధార్‌కార్డును పరిశీలించి 11 గంటల నుంచే సెంటర్‌లోకి అనుమతించారు. ఇక్కడ 240 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, ఇద్దరు మాత్రం హాజరు కాలేదు. 238 మంది విద్యార్థులు పరీక్ష రాశాడు. పరీక్ష కేంద్రం వద్ద జీడిమెట్ల పోలీసులు పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తానికి నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.



బాచుపల్లిలో పడిన వడగళ్లు

బాచుపల్లిలో వడగళ్లతో చిరు జల్లులు

కుత్బుల్లాపూర్, మే 4 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలో ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో 20 నిమిషాల పాటు చిరు జల్లులు కురిశాయి. వర్షంతో పాటు గురివింద గింజ సైజులో వడగళ్లు పడ్డాయి. యువత వాటిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉదయమంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ఇబ్బందిపడ్డ జనం సాయంత్రం చిరుజల్లులు పడి వాతావరణం చల్లబడటంతో కొంత ఉపశమనం పొందారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, మే 4 (ఆంధ్రజ్యోతి):కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి సమస్యలు నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అన్ని విభాగాల అధికారులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

- ఆకతాయిల పనితో ఫైర్ సిబ్బంది హైరానా
- మంటల్లో కాలిపోతున్న విలువైన వస్తువులు

బాలానగర్, మే 4 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో పొడిగా ఉన్న వాతావరణం, అపరిశుభ్రత, అప్రమత్తత లేకపోవడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో చెత్తకు నిప్పుపెట్టడం సాధారణ దృశ్యంగా మారిపోయింది. పర్యావరణ పరిరక్షణ కోసం చెత్తను బహిరంగంగా కాల్చడం నేరమే. అయినా సరే ప్రజలెవ్వరూ నిబంధనలు పాటించడం లేదు. జీహెచ్‌ఎంసీ అధికారులు చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో ప్రజలు స్వచ్ఛత పేరుతో చెత్తను తగలబెడుతున్నారు. వేసవికాలం కావడంతో చెత్తను కాల్చే సందర్భంలో మంటలు చెలరేగి ఏదో ఒక అగ్ని ప్రమాదం సంభవిస్తోంది. ఇలాంటి సంఘటనలు తరచూ జరగుతుండడంతో అగ్నిమాపక సిబ్బంది నానా హైరానా పడుతున్నారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు.

హెచ్‌ఎంటీ జంగల్, ఐడీపీఎల్ ప్రాంతాలలో..

జీడిమెట్ల హెచ్‌ఎంటీ జంగల్, ఐడీపీఎల్ వెనుక, జగద్గిరిగుట్ట నుంచి షాపూర్ నగర్ వెళ్లే దారిలో ఉన్న ఓపెన్ ల్యాండ్‌లో కొందరు చెత్తను బహిరంగంగా కాల్చివేస్తున్నారు. మరికొందరు బహిరంగ ప్రదేశాల్లో సిగరేట్ తాగుతూ చెత్తకుప్పలపై పడేయడంతో అందులో ఉన్న కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు అంటుకుని మంటలు చెలరేగుతున్నాయి. వేసవిలో మంటలు భారీగా చెలరేగడంతో పక్కనే విలువైన వస్తువులు కాలిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చెత్తను కాల్చడంతో వాయుకాలుష్యం పెరిగిపోతోంది. కార్బన్‌మోనాక్సైడ్, సల్ఫర్ డైఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు వెలువడడంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



హెచ్‌ఎంటీ జంగల్‌లో చెత్తను తగలబెట్టిన ఆకతాయిలు (ఫైల్)

నాలాలో పూడికతీతపై అధికారుల నిర్లక్ష్యం

● వర్షాకాలంలో ఇళ్లు నీట మునుగుతాయని భయపడుతున్న జనం

పేట్ బషీరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని పలు కాలనీల నుంచి వెళ్తున్న నాలాలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. డివిజన్‌లోని గణేష్ హౌసింగ్ సొసైటీ, రుక్మిణి ఎస్టేట్స్, ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, వెంకన్నహిల్స్ శివారెడ్డినగర్, భూమిరెడ్డినగర్ తదితర కాలనీల నుంచి వెళ్తున్న అతిపెద్ద నాలాలో చెత్త గడ్డి దర్శనమిస్తోంది. అడపా.. తడపా పడుతున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అయినా అధికారులు ఇప్పటికే నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాల్సి ఉండగా.. అలాంటిది చేయకపోవడంతో రాబోయే వర్షాకాలంలో నాలాలు పొంగి తమ కాలనీలు నీట మునిగే ప్రమాదం ఉందని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతేడాది తీసిన పూడిక తప్ప.. ఈ ఏడాది ఇప్పటి వరకు పిడికెడు మట్టిని కూడా నాలాలోంచి తీయలేదని ఆయా కాలనీల వారు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో నాలా పొంగి ఇళ్లలోకి నీరు చేరినప్పుడు అధికారులు హడావిడి చేయడం కంటే ..ఇప్పుడే నాలాల్లో పేరుకుపోయిన చెత్త, గడ్డిని తొలగిస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.



ఫస్ట్ ఎవెన్యూ కాలనీ సమీపంలో నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారం

ఫొటో తీయండి.. ఫిర్యాదు చేయండి

● రాంగ్ సైడ్ డ్రైవింగ్ నివారణకు పోలీసుల వినూత్న కార్యక్రమం

గాజులరామారం, మే 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. 'ఫొటో తీయండి...ఫిర్యాదు చేయండి' అని సోషల్ మీడియా వేదికగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకొనేందుకు ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ అన్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్ నివారణ కోసం చర్యలు చేపడతామని, ఎవరైనా రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన యూటర్న్ కాకుండా, తక్కువ సమయంలో గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో ఎవరైనా రాంగ్‌సైడ్‌లో డ్రైవింగ్ చేస్తుంటే.. సదరు వ్యక్తి ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని, వారిపై తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ అన్నారు. రోడ్డు సైడ్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన యూటర్న్ వద్దనే వాహనాలను మలుపుకొని, ప్రయాణం చేయాలన్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులను ప్రజలు ఫొటోలు తీస్తే 9490617346 / 9490617271కు వాట్సప్ ద్వారా పంపించాలని సూచించారు.



జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్



మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న డాక్టర్లు, కమిటీ సభ్యులు

ఆహార నియమాలతో షుగర్, బీపీల నియంత్రణ

నిజాంపేట్, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని సుందరయ్య భవనం కేంద్రంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటిలో భాగంగానే ఆదివారం బీపీ, షుగర్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో హోలిస్టిక్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రామచంద్రయ్య, విశిష్టత అతిథిగా ఫిక్సెల్ ఐ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ కృష్ణ పూజిత, డాక్టర్ ప్రశాంత్, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు హాజరయ్యారు. సీహెచ్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపులో స్థానికులతో పాటు నిజాంపేట్ రాజీవ్‌గృహకల్ప, సాయినగర్ ప్రజలు 150 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ, మన దేశంలో ముఖ్యంగా మన ప్రాంతంలో మల్లెపువ్వు లాంటి తెల్లటి బియ్యంతో తయారైన భోజనాన్ని ఎక్కువగా తీసుకోవడం, కూరగాయలు తక్కువగా తీసుకోవడం వంటి కారణాలతో, శారీరక శ్రమ లేక పోవడం, మానసిక ఒత్తిళ్లతో షుగర్, బీపీ వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. షుగర్, బీపీలు నియంత్రలో ఉండాలంటే కచ్చితంగా ఆహార నియమాలు పాటిస్తూ, సరైన వ్యాయామంతో మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. మెడికల్ క్యాంప్ కన్వీనర్ శ్రీనివాసరావు, అమీర్‌బాషారావు, శంకర్‌రావు, కృష్ణయ్య, నాగమణి, పద్మ ఉన్నారు.



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ కార్మికులు

జీడిమెట్ల డిపోలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

జీడిమెట్ల,మే 4(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల సమ్మె సన్నాహంలో భాగంగా ఆదివారం జీడిమెట్ల డిపో ఆవరణలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆర్టీసీ కార్మిక నాయకుడు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సమ్మెను విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఆర్థిక ఇబ్బందులపై చెల్లికి ఏడు పేజీల లేఖ.. అదృశ్యం


హైదర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో దంపతులు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన సిద్ధబాతుల శ్రీనివాస్ (50), శోభ (45) భార్యాభర్తలు. వారి బంధువుల ఇంట్లో పెళ్లికి హాజరయ్యేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో శ్రీనివాస్ తాను ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ తన చెల్లికి ఏడు పేజీల లేఖను ఫోన్ ద్వారా పంపించాడు. తమ కోసం వెతకవద్దని అందులో పేర్కొన్నాడు. ఆ తర్వాత ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో శ్రీనివాస్ సోదరుడు అశోక్ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీనివాస్, శోభ

కుటుంబకలహాలతో యువకుడి ఆత్మహత్య

బేగంపేట, మే 4 (ఆంధ్రజ్యోతి): యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రసూల్‌పురలోని అన్నానగర్‌కు చెందిన నరేష్ (23) ప్రైవేటు ఉద్యోగి. అతనికి భార్య, మూడు నెలల బాబు ఉన్నారు. కొద్ది నెలలుగా కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపం చెందిన అతను ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతసేపటి తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపు తీయగా ఫ్యాన్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నరేష్ మృతదేహం

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

● కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 4 (ఆంధ్రజ్యోతి): కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సూచించారు. కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో ఆదివారం పిక్సెల్ ఐ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు పనిపైనే కాకుండా ఆరోగ్యంపైననూ దృష్టి సారించాలన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, దంత పరీక్షలు తరచూ చేయించుకోవాలన్నారు. 50 కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల ఆరోగ్యం కాపాడడం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పిక్సెల్ ఐ హాస్పిటల్ వారికి ఆ సంఘం అధ్యక్షుడు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల ఏషియన్ పెయింట్స్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కార్పొరేటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్కిల్స్ పెంపొందించుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాశ్, ముర్తుజా, వెంకటేశ్వరరావు, వేగానందం, సలీం, ప్రసాద్, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366